



"చలపతిఉన్నాడా?" బయటినుంచి జనార్ధనం గొంతు వినిపించి సిగ్గుతో కుంచించుకుపోయాడు చలపతి.

అతనికిప్పుడు తనమొఖం ఎలా చూపించాలో తెలీటంలేదు. అతనికివ్వాల్సిన ఎనిమిదివందలూ నెలాఖరుకల్లా ఖచ్చితంగా ఇచ్చేస్తానని చెప్పాడు తను.

బహుశా అందుకే వచ్చిఉంటాడతను.

ఇప్పుడతనికి ఏంజవాబు చెప్పాలి?

"ఏవండీ! జనార్ధనంగారొచ్చారు..." హడావుడిగా గదిలోకొస్తూ అంది సుభద్ర.

"కూర్చోమని చెప్పకపోయావా?" దిగులుగా అన్నాడతను.

"కూర్చున్నారులెండి! ఇప్పుడాయనకు ఏం చెప్తారుమరి?" ఆందోళనగా అడిగిందామె.

"ఏంచెప్పను? జరిగింది జరిగినట్లు చెప్తాను ...వాడేమయినా అనుకోనీ!" బయట గదివేపు నడుస్తూ అన్నాడతను.

"ఏరా! ఇంకా ఆఫీసుకి పోలేదా?" చిరునవ్వుతో అడిగాడు జనార్ధనం.

"రడీఅవుతున్నానిప్పుడే..." అతికష్టంమీద నవ్వుతెచ్చుకొంటూ అన్నాడు చలపతి. జనార్ధనం మొఖంలోకిచూడ్డానికి ధైర్యం చాలటంలేదతనికి.

తనకొచ్చిన ప్రావిడెంట్ ఫండ్ ఎడ్వాన్స్‌లో అతని బాకీ తీర్చాలనే అనుకొన్నాడు నిజానికి. అసలది తీసుకొన్నదే అందుకు. ఒకరోజు, రెండు రోజులుకాదు—ఎనిమిదివందలు తీసుకొని సంవత్సరం దాటిపోయింది. పి. ఎఫ్ మొత్తం చేతికందేవరకూ కూడా అతని బాకీ ఎలాగోలా ముందు తీర్చెయ్యాలనే పట్టుదలతోనే ఉన్నాడు తను. కానీ తీరా ఆసమయానికి ఒక్కసారిగా ఎక్కడలేని వత్తిడులూ మీదపడ్డాయ్. పెరిగిపోయిన డాక్టరు బిల్లూ, రెండు నెలలుగా కట్టలేకపోయిన పిల్లల ఫీజులూ, అందరికూ బట్టలు పూర్తిగా చిరిగిపోవడం, అర్జంటుగా రెండువందలు కావాలని ఎప్పుడూ రాయని తండ్రి ఉత్తరం రాయడం, బొంబాయిలో ఉండే బావమరిది చాలారోజుల్తరువాత భార్యాబిడ్డలతో సహా వచ్చి పదిహేనురోజులపాటు ఇంట్లో మకాం చెయ్యడం — వీటన్నిటికీ అతివేగంగా ఖర్చయిపోయినయ్ పదిహేనువందలూనూ.

జనార్ధనం బాకీ ఎనిమిదివందలూ అలానే ఉండి పోయింది.

"ఏమీ లేదు. కొంచెం డబ్బు అవసరముండి వచ్చాను. నీ పి.యఫ్ ఏదో వస్తుందన్నావుకదా! ఇంకా శాంక్షన్ అవలేదా?" అడిగాడతను.

చలపతి బిడియంగా అన్నాడు.

"పెద్ద తప్పు జరిగిపోయిందిరా!"

"ఏమిటి?" నవ్వుతూ అడిగాడు జనార్ధనం.

"పి.యఫ్ వచ్చింది. కాని అనుకోని ఖర్చు లొచ్చి మీదపడేసరికి అంతా ఖర్చయిపోయింది" తలవొంచుకొని అన్నాడతను.

జనార్ధనం మళ్ళీ నవ్వాడు. కాని అతని నవ్వులో అదివరకటి నిండుతనంలేదు.

"నిజంగా చెప్తున్నారా! అసలు ముఖ్యంగా నీబాకీ తీర్చేయాలనే పి.యఫ్ తీసుకొన్నాను. కానీ, ఇలా దెబ్బమీద దెబ్బ తగిలేసరికి తట్టుకో లేక పోయాను. నువ్వేమీ అనుకోకురా! ఎక్కడోక్కడ చూసి ఓ నెలలోపుగానే తెచ్చి స్తాను డబ్బంతా!" బాధగా అన్నాడు చలపతి.

కొద్ది క్షణాలపాటు జనార్ధనం ఏమీ మాట్లాడ లేదు

"ఎంతో అవసరమయి నీ దగ్గరకొచ్చాన్రా! ...సరే! పోనీలే! లేనప్పుడిక నువ్వుమాత్రం ఏంచేస్తావ్?" నిరుత్సాహంగా అన్నాడతను.

చలపతికేం మాటాడాలో తోచలేదు.

నిజమే! అతనికోసమని తీసుకొన్న డబ్బే తన చేతిలో ఎన్నో అవసరాలకు ఖర్చయి పోయింది. అలాంటిది అతనికి రావలసిన మొత్తం కోసం ఎన్నెన్నో అవసరాలు ఉండ టంలో ఆశ్చర్యమేముంది?

"ఇంక ఆలస్యం చేయనులేరా! ఎలాగోలా వీలయినంత త్వరలో సర్దేస్తాను." పట్టుదలగా అన్నాడు చలపతి.

అతనిని చూస్తుంటే జాలివేసింది జనార్ధ నానికి.

ఇద్దరూ ప్రాణస్నేహితులు. కలసి చదువుకొన్నారు ఉద్యోగాలు ఒకే ఊళ్ళో చేస్తున్నారు ఒకరి కొకరు ఎన్నో సహాయాలు చేసుకొన్నారు. ఎటొచ్చీ వివాహాలయిన గతి అయిదారేళ్ళ నుంచీ ఇదరకూ సమస్యలూ, ఇబ్బందులూ మొదటిసారిగా ఎదురయినాయ్.

తన ఆర్ధికపరిస్థితి చలపతి కంటె కొంచెం మెరుగు కాబట్టి కొంతవరకూ నిలదీసుకో గలిగాడు.

కాని చలపతి పరిస్థితి ఇంచుమించుగా తల క్రిందులయి పోయింది

అందుకే తను వాడిని గట్టిగా అడగడాని క్కూడా మనస్కరించటంలేదు.

"సరేలేరా! జరిగిందానికి ఏంచేస్తాంలే... వస్తానుమరి" లేచి బయటకునడుస్తూ అన్నాడు జనార్ధనం.

"నామీదేం కోపంగా లేదుకదా?" బలవం తంగా నవ్వుతెచ్చుకొంటూ అడిగాడు చలపతి.

"కోపతాపాలెందుకురా! ఇద్దరం ఒకేబోటులో ప్రయాణిస్తున్నాం. అంచేత ఇలాంటి సర్దుబాట్లు తప్పవుమరి" తేలిగ్గా అన్నాడతను.

అతనిమాటలు చలపతి మనసుని కొంత తేలిక పరచినయ్. ఇద్దరూ బస్ స్టాండ్ వరకూ నడిచి అక్కడ హోటల్లో ఫిఫ్టీ-ఫిఫ్టీ కాఫీ తాగారు. బిల్లు బలవంతంగా జనార్ధనమే ఇచ్చాడు. కాసేపు ఇద్దరూ ఇంకేవేవో విషయాలు మాట్లాడు కొని తేలికయిన మనసులతో ఇల్లు చేరుకొన్నారు.

జరిగిందంతా భార్యకు చెప్పాడు చలపతి. అప్పటిగ్గానీ అతని మనసుకి ఊరటకలుగలేదు. ఆరోజునుంచీ చలపతి జనార్ధనం బాకీ తీర్చే విషయం గురించి తీవ్రంగా ఆలోచించ సాగాడు. ఓరోజు ఇంటికి దగ్గర్లోనే ఉన్న బాంకు కెళ్ళి తన సమస్య ఆమేనేజరుకి వివరించాడు. తనకు ఎనిమిదివందలు అప్పుగా ఇస్తే ఆమొత్తాన్ని నెలకింత అని తీర్చుకొంటానని హామీ ఇచ్చేడు. అంతావిని బాంకు మేనేజరు నవ్వాడు.

"ఇలా మీలాంటి వాళ్ళందరికీ అప్పులిస్తే మా బాంకులు నాల్రోజుల్లో మూసివేయాల్సివస్తుంది" అన్నాడు.

"మరి పేపర్లలో 'మీ సేవకే మేమున్నాము' అని ప్రకటనలు ఎందుకు చేస్తున్నారు?" కోపంగా అడిగాడు చలపతి.

"దయచేసి వెళ్ళిరండి" అన్నాడతను చిరు నవ్వుతో.

చలపతి బయటి కొచ్చేశాడు.

ఆలోచనల్లోనే నెలలు గడచి పోయినయ్. జనార్ధనం అప్పుడప్పుడూ కలుసుకొంటూనే ఉన్నాడుగాని బాకీ విషయమే ఎత్తటం లేదతను. అది మరీ బిడియంగా ఉంది చలపతికి. ఎప్పటి కప్పుడు అతను "ఏరా! నా బాకీ మాటేమిటి?" అని డబాయించి అడుగుతే తను తనకున్న కష్టా లన్నీ ఏకరువుపెట్టి అతను మరోలా భావించ కుండా చేయవచ్చు. కానీ అతను అసలా విషయం మర్చిపోయినట్టుగానే మాట్లాడుతు న్నాడు ఇక ఉండబట్టలేక చలపతే మాట్లాడాడు ఒకరోజు.

"నువ్వు దీనికోసమని ఊరికే వ్యధ చెంద కురా! నీకు వీలు దొరికినప్పుడే ఇద్దువుగానిలే" అని కొట్టిపారేశాడతను.

ఆ మాటలు మనశ్శాంతిని కలిగించినా అది తాత్కాలికమే అయింది.

మళ్ళీ అదే ఆలోచన ప్రారంభమయింది. రాత్రింబగళ్లు ఒకటే ఆలోచన. ఈలోగా ప్రభు త్వం ఉద్యోగస్తుల జీతాలు పెంచుతూ ప్రక టన చేసింది. ఆ ప్రకటన ప్రకారం చలపతికి సుమారు ఏడువందల రూపాయలు అరియర్స్ వస్తుంది. జనార్ధనం బాకీదే దిగులు పెట్టుకొన్న చలపతికి ఆ వార్త ఎంతో ఆనందం కలిగిం చింది. అతని బాకీ తీర్చడానికి దేవుడే తనకా అవకాశం ఇచ్చినట్లనిపించింది. ఆ మొత్తం తీసుకెళ్ళి జనార్ధనానికిచ్చేస్తే మిగతా వంద రూపాయలు తనకో పెద్ద సమస్యకాదు. నెల కింత అని తీర్చేసుకోవచ్చు.

అయితే ఈ విషయం ముందుగానే జనార్ధ నానికి చెప్పదల్చుకోలేదతను. అలా చెప్పి అంతకుముందు విఫలమయి పోయేడు. మాట నిలబెట్టుకోలేకపోయాడు. ఇప్పుడు చెప్పేస్తే ఆసమయానికి ఈసారి ఏం ముంచుకొస్తుందో!

ఎంతో ఆశగా ఆ మొత్తం కోసం ఎదురుచూస్తూ గడిపాడతను.

అయితే దానికంటెముందు మరో అవాంతరం ముంచుకొచ్చింది. ఈసారి అది జబ్బురూపంలో వచ్చింది. అతని భార్యకు రాత్రికి రాత్రి కడుపునొప్పి పట్టుకొంది. అది మర్నాటికే భరించ లేనంతగా ఎక్కువయింది హాస్పిటల్‌కి తీసు కెళ్తే వెంటనే ఆపరేషన్ చేయాలన్నారు. ఆ ఆపరేషన్ పూర్తయి ఆమె ఇంటికి తిరిగివచ్చే సరికి చేతికందిన ఏడువందలేకాక మరో రెండు వందలు కూడా ఖర్చయింది. ఆ ఏడువందల్లో ప్రతిరూపాయీ విలవిలలాడుతూనే ఖర్చు పెట్టాడతను.

అసలింక ఈ జన్మకి జనార్ధనం బాకీ తీర్చ గలనా అని దిగులు పట్టుకొంది అతనికి.

"నన్ను అలాగే భావనివ్వాల్సింది ఆ డబ్బంతా ఎందుకు ఖర్చుచేశారు?" అంది అతని భార్య ఆ సంగతి తెలిసి కోపంగా.

చలపతి ఏమీ మాట్లాడలేదు

'ఆ బాకీ తీర్చేందుకు ఇంకేం మార్గాలున్నయ్' అని ఆలోచించసాగాడు

మరికొద్ది రోజులు ఆ ఆలోచనల్తోనే గడచి పోయినయ్

"నేనో ఉపాయం ఆలోచించాను మీ బాకీ తీర్చడంకోసం!" అతని భార్య అంది ఓరోజు.

**వెంటనే మార్వాడీ దుకాణం చేరుతున్నాడు చలపతి. అది జేబులోంచి తీసి మార్వాడీకివ్వబోతుండగా అతని భుజంమీద చేయి పడిందెవరిదో. వులిక్కిపడి వెనక్కు తిరిగి చూశాడతను. జనార్ధనం నుంచుని ఉన్నాడక్కడ.**

"ఏమిటది?" ఆశ్చర్యంగా అడిగాడు చలపతి.

"ఆ మూడో ఇంట్లో లలిత ఒక చీటీ ప్రారంభిస్తోందిట. నెలకు ముప్పయ్ రూపాయలు చొప్పున ఇరవై నెలలు. అంటే ఆరు వందలు లొస్తుంది. మీ స్నేహితుడి బాకీ చాలా వరకూ తీరిపోతుంది. ఏమంటారు?"

"సరే! అలాగే కానీ!" అన్నాడు చలపతి.

ఈ పద్ధతి కాగానే ఇలా ఎదురుచూసిన మొత్తం కోసం ఎదురుచూడని ఖర్చు పుట్టుకొస్తుందని అతని భయం.

ఏదేమయినా చిట్టీ ప్రారంభమయింది. అతి కష్టంమీద ముప్పయ్ రూపాయలు కూడబెట్టి కడుతోంది చలపతి భార్య.

ఒక సంవత్సరంపాటు అతి కష్టంమీద కట్ట గలిగిందామె. అది కడుతుండడంవల్ల వేరే అప్పులు ఎక్కువ కాసాగినయ్. ఈ లోగా స్కూళ్లు తెరచారు, వేసవి సెలవుల తర్వాత. పిల్లలకు ఫీజులూ, పుస్తకాలూ, యూనిఫారాలూ, అన్నిటికీ నాలుగొందలయినా కనీసంగా అవసరమయింది. చలపతి ఎందరు స్నేహితులనడిగినా అందరూ ఆ బాధల్లో ఉండడంచేత ఎక్కడా అప్పు పుట్టలేదు. చివరకు భార్య మెడలోని మంగళసూత్రం తాకట్టు పెట్టాల్సి వచ్చింది. అయితే దానికి వడ్డీ విపరీతంగా పెరుగుతోంది. ఇదిలా ఉండగా అతని ఆఫీసువాళ్ళందరూ హఠాత్తుగా సమ్మె ప్రారంభించారు. ఒకటో తారీఖు దాటి వారంగడిచిపోయినాఎవరికీ జీతాలు అందలేదు. జీతాలు వచ్చినా అంతంత మాత్రంగానే గడిచే, వాళ్ళ పరిస్థితి దాంతో చాలా విషమించిపోయింది.

గత్యంతరం లేక ఆ చిటి పాడేసి డబ్బుతీసుకోమని భార్యకు సలహా ఇచ్చాడు చలపతి. ఆరొందల చీటీకి చేతికి అయిదువందలేవచ్చింది. అందులో కొంత భార్య మంగళసూత్రం విడిపించడానికే సరిపోయింది. విగతా డబ్బు జీతం చేతికందేవరకూ అడ్డుపడింది.

సమ్మె ముగిసింది.

మళ్ళీ జీవితం యథాప్రకారం తయారయింది.

ఓ రోజు ఉదయమే జనార్ధనం వచ్చాడతనింటికి. అతన్ని చూడగానే గుండెలు ఝల్లుమన్నాయ్ చలపతికి.

"అర్జంటుగా నాలుగొందలయినా కావాల్రా. మా మరదలు మద్రాస్‌లో చాలా సీరియస్ కండిషన్‌లో ఉందిట. అందరం తక్షణం బయల్దేరాలి. నీదగ్గర ఎలాంటి బాపతు డబ్బున్నా సర్దేయ్. అంతగా కావాలంటే తిరిగి వచ్చాక మళ్ళీ నీకిచ్చేస్తానామొత్తం!" అడిగాడతను.

చలపతి నీళ్లు కారిపోయాడు. నిజానికి ఆ సమయంలో అతని దగ్గర పట్టుమని పదిరూపాయలు కూడా లేవు.

"లేవని చెప్పడానిక్కూడా మొఖం చెల్లటం లేదురా! ఎంత ప్రయత్నించినా నీబాకీ తీర్చలేని అశక్తుడి నయిపోయాను. నువ్వు మరో గంట తర్వాత వస్తే దొరికినంత ఎక్కడయినా ప్రయత్నించి తీసుకొస్తాను..." అన్నాడు చలపతి.

"సరే! చూడుమరి...నేనూ ఈలోగా ఇంకెవరినయినా అడుగుతాను" అంటూవెళ్ళిపోయాడు జనార్ధనం.

వెంటనే భార్యను పిలచాడు చలపతి.

"వాడికి కనీసం రెండువందలయినా ఇవ్వకపోతే చాలాఅసహ్యంగా ఉంటుంది. ఎంతో అవసరం కాబట్టే నా దగ్గరకు వచ్చాడు. ఎంతో కొంత ఇచ్చినా వాడికి ఈ సమయంలో అదే పెద్ద సహాయంలా కనిపిస్తుంది..." అన్నాడు దిగులుగా

"నిజమే ననుకోండి! కాని మన దగ్గరేమీ లేదుగా?" అయోమయంగా అడిగిందామె.

"పోనీ నీ మంగళసూత్రం తాకట్టు పెట్టి—వచ్చినంత ఇచ్చేస్తే?" బెరుగ్గా భార్యకళ్ళల్లోకి చూస్తూ అడిగాడతను.



ధరలు

"నేనీమధ్య చాలా బలవంతుణ్ణయ్యాను" అన్నాడు అంజనేయులు స్నేహితుడితో.

"ఎలా అయ్యావ్?"

"ఆరునెల్లక్రితం వంద రూపాయలు పెట్టి సరుకులుకొంటే సంచే మొయ్యలేక చచ్చేవాడ్ని. ఈ మధ్య అవలీలగా మోసి పారేస్తున్నాను. అన్నాడు ఆంజనేయులు

—రోజా (బెంగుళూరు)

"సరే! తీసుకెళ్ళండీ!" అప్పటికప్పుడే తీసి అతని కందిస్తూ అందామె.

వెంటనే అది తీసుకొని మార్వాడీ దుకాణం చేరుకొన్నాడు చలపతి. అది జేబులోంచి తీసి మార్వాడీ కివ్వబోతుండగా అతని భుజం మీద చేయి పడిందెవరిదో. ఉలిక్కిపడి వెనక్కు తిరిగి చూశాడతను జనార్ధనం నుంచుని ఉన్నాడక్కడ.

"ఏమిట్రా ఇది? మంగళసూత్రం తాకట్టు పెడుతున్నావా?" అడిగాడతను జాలిగా!

చలపతి సిగ్గుపడిపోయాడు.

"నాకోసమే ఈ పని చేస్తున్నావ్ కదూ?" తిరిగి అడిగాడు జనార్దం.

"అవునొరే! నీ బాకీ ఇంతకాలం ఎలాగూ తీర్చలేదు. కనీసం నీకు అవసరమయినప్పుడయినా ఇవ్వకపోతే ఎలా?" బిడియంగా అన్నాడు చలపతి.


"ఏడ్చావ్‌లే! నా బాకీ తీర్చడం కోసం చెల్లాయ్ మంగళసూత్రం తాకట్టు పెడతావా! పదపద! ఆ మాత్రం నేనూ చేయగలను. అంత అవసరమేం లేదులే! మా ఆవిడ గాజులు పెట్టి ఇప్పుడే డబ్బు తీసుకొన్నాను! ఇంక నీ డబ్బు అవసరం లేదులే ఇప్పుడు!" చలపతిని తనతో పాటు ఆ దుకాణంలో నుంచి బయటకు లాక్కొస్తూ అన్నాడతను.


"నాబాకీ ఎప్పుడో ఒకప్పుడు వసూలు చేసుకొంటాన్లేరా! నువ్వేమీ దిగులు పెట్టుకోకు!" నవ్వుతూ అనేసి వెళ్ళిపోయాడతను.

చలపతి భారంగా ఇల్లు చేరుకొన్నాడు.

ఆ తరువాత కొద్దిరోజులు అతనా బాకీ విషయమే ఆలోచించలేదు. ఆలోచించీ తను చేయగలిగిందేమీ లేదు.

రాన్రాను అతని జీవితం మరింత నరకమయిపోయింది.





## భగవంతుడికే

" మొట్టమొదటిసారిగా ఆక్సిజన్‌ని ఎవరు సృష్టించారు ? " పరీక్షాపత్రంలో ప్రశ్న.

" అన్నిటినీ సృష్టించిన భగవంతుడే ఆక్సిజన్‌నుకూడా సృష్టించాడు. " ఓ విద్యార్థి రాసిన సమాధానం.

"అంచేత ఈ ప్రశ్నకు మార్కులు భగవంతుడికే వేస్తున్నాను." అని రాశాడు పేపరు దిద్దిన మాస్టరుగారు.

-కుమార్ (నూజివీడు)

అతని తల్లి చనిపోవడం, కూతురు జబ్బు పడడం, కొడుకు కాలేజీలో చేరడం- పెరిగి పోతున్న ఖర్చులూ- పెరగని జీతం- అన్నీ చుట్టుముట్టేసినయ్

ఎన్ని బాధల్లో ఉన్నా అప్పుడప్పుడు 'తను జనార్ధనం బాకీ తీర్చలేక పోయాడు' అన్న విషయం గుర్తుకొచ్చి విలవిలలాడి పోయేవాడతను

మరోసారి పి.యఫ్ తీసినప్పుడు అతని కూతురు వివాహం చేయడానికే సరిపోలేదది. పైపెచ్చు మరిన్ని అప్పులయినాయ్. ఈ లోగా కొడుకు కాలేజీ చదువు ముగించుకొని ఉద్యోగాల వేటలో పడ్డాడు. మరో సంవత్సరంలో తనూ రిటయిరయి పోతున్నాడు.

"ఈలోగా జనార్ధనం బాకీ తీర్చేసెయ్యాలి" పట్టుదలగా అనుకొన్నాడతను. కాని అతని కోరిక తీరకుండానే రిటయిరయి పోయాడు. రిటయిరవగానే చేతికందేమొత్తంలో ఖచ్చితంగా జనార్ధనం బాకీ తీర్చేయాలను కొన్నాడతను. కానీ ఆమొత్తమంతా అప్పులు తీర్చడానికీ, రెండో కూతురు వివాహానికీ సరిపోయింది. పెద్దకొడుక్కి ఉత్తర దేశంలో ఎక్కడో ఉద్యోగం దొరికింది. వెంటనే వెళ్ళిపోయాడతను. ఇంక మిగిలింది తనూ, భార్యా, చిన్న కొడుకూ- నెలకు వందరూపాయల పెన్షనూ।

పెద్ద కొడుక్కి ఉత్తరం రాశాడు చలపతి. జనార్ధనం బాకీ తీర్చడం తనవల్ల కావటం లేదనీ-కనుక అతనయినా ఆ మొత్తం పంపిస్తే ఆ బాకీ తీరుస్తాననీనూ !

"వీలునుబట్టి ప్రయత్నిస్తాను" అని జవాబు రాశాడతను. ఈలోగా వంటకి ఇబ్బంది అవుతుం


**FREE !!!** ముత్యాల సరాలు **ఉచితం !!**

## పరీక్ష

క్రీస్తు ప్రభువును గూర్చి తెలుసుకొని తన మనసు మార్చుకొన్నాడు కమ్మరి కాంతయ్య. ఎంతో మంచివాడుగ ఎనిమిది సంవత్సరముల నుండి జీవిస్తున్న కాంతయ్య బ్రతుకును చూస్తున్న పాపయ్యనే నాస్తికుడు కాంతయ్యను ప్రశ్నించాడు 'కాంతయ్యా ! నీవు క్రీస్తునందు విశ్వాస ముంచిన దగ్గర నుండి నిన్ను ఒక కంట కనిపెట్టుచున్నాను. నీవు నిజంగా సత్యమార్గములోనే నడుస్తున్నావు. అందరినీ ప్రేమించి, వారి కష్టాల్లో తృణమో పణమో ఇచ్చి తోడ్పడుతున్నావు. అయితే నీకు మునుపటి కన్న కష్టాలు, ప్రమాదాలు ఎక్కువగా ఎందుకు సంభవిస్తున్నాయి ? అంతని ఆనందాన్ని అన్వేషిస్తూ అర్ధంలేని ఆదర్శం కోసం నీ జీవితాన్ని వ్యర్థం చేసుకుంటున్నావేమో. దేవునికి మన జీవితాలను అప్పగించిన వెంటనే మన కష్టాలు అంతమవ్వాలి గాని, నీకేమో అవి ఎక్కువవుతున్నాయి.' కాంతయ్య కళ్ళు కొంత సేపు మెరుపులు చిమ్మాయి. మరుక్షణం ఆ ముఖం ఆలోచనలతో నిండిపోయింది. "చూడు పాపయ్యా ! నా చేతిలో నున్న ఈ ఇనుపముక్క బండికి అమర్చవలసిన ఒక స్ప్రింగు. దీనిని ఎర్రని అగ్నిలో కాల్చి, చల్లని నీటిలో ముంచి అటు పిమ్మట సుత్తితో సాగదీసి, నడుమకు వంచి స్వరూపం మార్చి, పదును చెయ్యాలి. అప్పుడే ఇది పనికి వస్తుంది. దీనిని సాగదీసే ప్రయత్నంలో ఇది పెళుసుగా వుండి విరిగిపోతే దీనిని పాత ఇనుములో పడవేస్తాను. పాతఇనుము ఖరీదు కిలో రూపాయి అయితే ఈ స్ప్రింగు ఎంతో విలువైనది. దీని మీద వందలాది రూపాయలు సంపాదించవచ్చు. అలాగే దేవుడుకూడా మనలను క్రీస్తు స్వరూపములో మలచుటకు ఈ కష్టాలను, కన్నీళ్ళను పంపుతుంటాడు. ఆ దేవుడు మన మీద అగ్నిలాంటి శత్రువులను పంపి, మనలను సాగదీసి నప్పుడు మన స్వరూపములను మార్చుకొనక పెళుసుగా వున్నట్లయితే పాత ఇనుము వలె పారవేస్తాడు. ఇంక దానికి అట్టే విలువ ఉండదు. ఆయన చేతిలో మన స్వరూపం మార్చుకొన గలిగితే తన విలువైన సేవలో మనల్ని వాడుకుంటాడు. పాలరాయిలో ఇమిడియున్న శిల్పసుందరిని శిల్పి మలచినపుడు దాని విలువ పెరుగుతుంది గాని, వట్టి ముడిరాయికి ఏమంత విలువ ఉంటుంది ? కష్టాలు కన్నీళ్ళు, బాధలు దేవుడు మనల్ని దైవస్వరూపములో తీర్చి దిద్దుటకు ఇచ్చే వ్యాయామం."

"ఆయన నన్ను శోధించిన తరువాత నేను సువర్ణము వలె కనబడుదును" అని దైవాజ్ఞను సారంగముగా శోధింపబడిన భక్తుడొకడు పలుకుతున్నాడు. శోధనలో, బాధలలో పడిపోకుండ స్థిరంగా నిలిచే దైవశక్తికోసం ఈ నాడే క్రీస్తు ప్రభుని గూర్చి తెలుసుకొనుడి

-చదలవాడ చంద్రమతీదేవి

ఉచితం ఉచితం ఉచితం

భగవత్స్వరూపుడైన ఏసుక్రీస్తు జీవితచరిత్ర, ఆయన బోధలు తెలిపే ఆకర్షణీయమైన ఉచిత పుస్తకంగాని, ఆకర్షణీయమైన డిప్లొమా పొందటానికి ఉచితంగా లభించే బైబిలు కోర్సు గాని కావాలనుకుంటే, మీ చిరునామా మాకు ఈ రోజే తెల్పండి.

ఇది అడ్రస్ :
S. జాన్ డేవిడ్
A.M.G.
పోస్టుబాక్సు-12
చిలకలూరిపేట
గుంటూరు జిల్లా.

Gospel Message Inserted by A.M.G. Through Hope Advertising

దని అతనే అడిగి వివాహం చేసుకొన్నాడు. ఆ తరువాత తన అసహాయతను వెల్లడి చేస్తూ ఉత్తరం రాశాడు.

ఓ రోజు జనార్ధనం మార్కెట్లో కనబడ్డాడు చలపతికి.

"రిటరయినాగాని, నీబాకీ తీర్చలేకపోయాన్రా!" బాధగా అన్నాడు చలపతి.

"ఇంకేం బాకీ లేరా! ముసలాళ్ళమయి పోయాం! అవన్నీ మర్చిపో ఇక" భుజం తడుతూ తేలిగ్గా అనేశాడు జనార్ధనం.

"అలా అనకురా బాబూ! నేను చచ్చేలోగా తీర్చేస్తాను చూడు! జీవితంలో అనుకొన్నది చాలావరకూ సాధించలేకపోయిన మాటనిజమే! కానీ జనార్ధనం! ఇదొఖటీ మాత్రం సాధించి మరీ కన్నుమూస్తాను చూడు!" ఉద్రేకంతో వణకిపోతూ అన్నాడు చలపతి. అలా అంటూంటే అతని కళ్ళవెంబడి నీళ్ళుతిరిగినయ్.

మరి కొద్దిరోజులు గడచిపోయినయ్.

హఠాత్తుగా చలపతికి పక్షవాతం వచ్చి మంచం పట్టేశాడు. రాన్రాను అతని పరిస్థితి క్షీణించి పోతోంది గాని మెరుగవడం లేదు. అలాంటి పరిస్థితిలో కూడా అతని ఆలోచనలన్నీ జనార్ధనం బాకి గురించే. జనార్ధనం తనని చూడ్డాని కొచ్చినప్పుడుకూడా అదే మాట్లాడతను.

"చూస్తూంట్రా జనార్ధనం! ఇప్పుడు చావూ బ్రతుకుల మధ్య ఉన్నానుకదూ! అయినాగాని నీబాకీ తీర్చందే చావను! పందెం కడతావా?" దుఃఖం ఆపుకొంటూ అడిగాడు చలపతి.

"పిచ్చిమాటలు మాట్లాడకురా! నువ్వు క్షేమంగా ఉండటమే మనందరకూ కావలసింది. బాకీలేదు.ఏమీలేదు.అదేమీ మనసులో పెట్టుకోకు నువ్వు..." ఆప్యాయంగా అన్నాడు జనార్ధనం.

మరికొద్ది రోజులకే చలపతి రెండోకొడుక్కి బాంక్‌లో ఆఫీసర్ ఉద్యోగం వచ్చింది.

చలపతి ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయాడు.

"ఒరేయ్! ఆఫీసరంటే జీతం చాలావస్తుంది కదూ?" అడిగాడు ఆతృతగా. చలపతి మనసు గ్రహించాడతను.

"అవున్నాన్నా!మీ స్నేహితుడి బాకీ నా మొదటి జీతంలోనే తీర్చేద్దురు గాని! మీరేం దిగులు పెట్టుకోకండిక" ప్రేమగా అన్నాడు.

ఆమాటలు అమితమయిన సంతోషం కలిగించినయ్యతనికి. ఆ రోజునుంచే అందరికీ ఆశ్చర్యం కలిగించే విధంగా కోలుకో సాగాడతను. డాక్టర్లకుకూడా ఆశ్చర్యం కలిగించింద తనంత త్వరగా స్వస్థుడవటం.

అన్నట్లుగానే ఓరోజు ఎనిమిది వందలు తెచ్చి తండ్రికిచ్చాడు చిన్నకొడుకు.

"నీ బాకీ తీర్చెయ్ నాన్నా ఇంకొక్క క్షణం కూడా ఆ పాకు బాకీ గురించి నువ్వు బాధ పడకూడదు! బయట రిక్షా ఉంది వెళ్ళిరా!" అన్నాడు ఆప్యాయంగా.

చలపతి వెంటనే బయల్దేరేడు. అతనికి ఆనందం పొంగిపొరలుతోంది.

తను సంసారం ప్రారంభించిన కొత్తలో చేసిన అప్పు!

తన కొడుకులు సంసారాలు ప్రారంభించిన సమయంలో తీరుస్తున్నాడు.

ఇంతకాలం పటినందుకు తనిప్పుడు బాధ పడటంలేదు.

సిగ్గుపడటంలేదు.

ఇప్పటికయినా తిరిగి ఇవ్వగలుగుతున్నందుకు గర్వపడుతున్నాడు. తన మాట నిలబెట్టు కొంటున్నందుకు సంతోషిస్తున్నాడు.

జనార్ధనం ఇంటికి చేరుకొంటోంది రిక్షా.

"ఒరే జనార్ధనం! నామాట నిలబెట్టుకోడాని కొస్తున్నానొరే! ఇవాల్టినుంచీ నీకు చలపతిగాడు బాకీ ఉండడు!"

జనార్ధనం ఇంటి తలుపులు మూసి ఉన్నయ్. బయట తాళం వేసి ఉంది

ఆశ్చర్యపోయాడు చలపతి.

అంతా ఎక్కడికి పోయినట్లు?

"జనార్ధనంవాళ్ళేరీ?"పక్కింట్లోఅడిగాడతను


"ఆయనకు కొద్ది సేపటి క్రితం గుండెపోటు వచ్చింది. హాస్పిటల్‌కి తీసుకెళ్ళారుగానీ - అక్కడ చనిపోయారు! అంతా అక్కడే ఉన్నారు ఇంకా!"

నిశ్చేష్టుడయాడు చలపతి. కళ్ళు తిరిగి నట్లనిపించింది.

అక్కడే స్తంభం పట్టుకొని నిలబడ్డాడు.

దుఃఖం, దురాశ, దిగులు ముంచుకొచ్చనయ్.

"ఎంత అన్యాయం చేశేవ్‌రా జనార్ధనం! నా 'బాకీ' తీర్చనీకుండానే వెళ్ళిపోయావా! శాశ్వతంగా నాకు మనశ్శాంతి కరువు చేసేశావ్ కదురా!" వలవలా ఏడ్చేయసాగాడతను. ✻




### ఫలించిన కల!


"చిన్నప్పుడు కన్న కలలేమైనా ఫలించాయా?" అడిగాడో గుమస్తా తోటి గుమాస్తాని.

"ఆహా! ఒక్కటిమాత్రం. చిన్నప్పుడు మా అమ్మ నా తల దువ్వేటప్పుడు వెధవ జుట్టు లేకపోతేనేం! అనుకునే వాడ్ని. అదే ఫలించింది.

—రమ (విజయవాడ)


బ్రాంచి: 26, నార్తుబోగ్ రోడ్, మద్రాసు-17



ఆంధ్రప్రదేశ్‌లో ఏజన్సీలు ఇవ్వబడుచున్నవి

VIJAYA ADVTG.

సింగర్
మెరిట్
కొనండి




✻ మెరిట్ కుట్టుమిషన్లు వడ్డీలేని సమంజస వాయిదాలపై కూడా లభిస్తాయి.

✻ పండుగ బహుమతితో ఉచిత హోమ్ డెలివరి సదుపాయాన్ని వినియోగించుకోండి.

అనుమతి పొందిన డీలరు:

శ్రీ ధనలక్ష్మి ఎంటర్ ప్రైజెస్

హెచ్. ఓ. నెం-3, చంద్రలోక్ కాంప్లెక్స్, ప్యారడైజ్ సర్కిల్, ఎమ్.జి.రోడ్, సికిందరాబాద్-3. ఫోన్: 75762

బి.ఓ. నెం. 1, "వాసవినగర్," 6-1-91, లక్డికాపూల్, టెలిఫోన్‌భవన్ ప్రక్కన, సెక్రటేరియట్ రోడ్, హైదరాబాద్-ఫోన్: 223107.